
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్యప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 161 | ది. 29-8-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 161 | Date : 29-8-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

● త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్ ● అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
● ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..” రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోర్ కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి.” అని సీఎం సూచించారు.

**సమాచార అనుసంధానమే కీలకం :** “క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ-ఇంజనీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను.” అని చంద్రబాబు వెల్లడించారు.

**ఉమ్మడి కుటుంబాలే ఆస్తి :** “ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబం సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు... కుటుంబాలు విడిపోకుండా చూస్తాం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదిక కావాలి..

● క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు కృషి...
● తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
● క్రీడా పోటీలు, సబ్ కమిటీల ఏర్పాటుపై తీర్మానాలు...



**హైదరాబాద్,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, ట్రైనర్‌లకు శిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళిక రూపకల్పన, అమలుకు సబ్ కమిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు కల్పించామని సీఎం తెలిపారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతి క్రీడకు పల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ధాని ఫౌండేషన్ వీతా ధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత (Physical literacy) పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు...బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు...హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు.

# పత్రిక రంగం విలువలను కాపాడుకోవడం అతి ముఖ్యం

**-ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ టి సునీల్ చౌదరి**




**విజయవాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** అమరావతిపై జరుగుతున్న తప్పుడు ప్రచారం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆటంకం కలిగిస్తోందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. గురువారం విజయవాడలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో “అమరావతిపై అబద్ధపు ప్రచారం – భావప్రకటన స్వేచ్ఛ” అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టీ. సునీల్ చౌదరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు దానికి సంబంధించిన బాధ్యతలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అబద్ధపు వార్తల ద్వారా సమాజంలో విద్వేషాలు రాకూడదని, పత్రికా రంగంలో విలువలను నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ముట్నూరి కృష్ణారావు, నార్ల వెంకటేశ్వరరావు, సి. రాఘవాచారి, ఎబికె ప్రసాద్ వంటి ప్రముఖులు పాటించిన విలువలు నేటి జర్నలిజంలో మరిచిపోతున్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు.సభకు అధ్యక్షత వహించిన సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అవసరం ఏర్పడిందని, అప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. అయితే 2019 తర్వాత అమరావతిపై దుష్ప్రచారం మొదలైందని, వర్షాలతో మునిగిపోయిందనే తప్పుడు ప్రచారం కూడా ఇప్పుడు కొనసాగుతోందని విమర్శించారు. “భావప్రకటన స్వేచ్ఛ” పేరుతో అబద్ధపు ప్రచారం చేయడం రాజ్యాంగ పరిమితులకు విరుద్ధమని స్పష్టం చేశారు. నీటిపారుదల నిపుణుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాలు, వరదలు సహజసిద్ధమని, కేరళ, చెన్నై, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాల్లో కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని అన్నారు. అమరావతి ప్రాంతంలో వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఆనకట్టలు, ప్రాజెక్టులు నిర్మించడం అవసరమని సూచించారు. ప్రముఖ చరిత్రకారుడు పాపినేని సాయి మాట్లాడుతూ అమరావతికి వేల ఏళ్ల చారిత్రక ప్రాధాన్యం ఉందని, భౌద్ధ జైన సాంస్కృతిక వారసత్వాన్ని కలిగిన ఈ ప్రాంతం రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రాజధానిగా అభివృద్ధి చెందాలని అన్నారు. అమరావతి రైతు నాయకుడు జొన్నలగడ్డ కిరణ్ మాట్లాడుతూ అమరావతి కేవలం రైతుల రాజధాని కాదని, యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలన్నిటినీ తట్టుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారులు, రైతు నాయకులు, జర్నలిస్టులు, జేఏసి ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..


**దేవదాయ ధర్మదాయ శాఖ**

**శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ**

**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 29-8-2025 శుక్రవారం ఉదయం 11:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ, నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1. | 7/127 | 10.9×6 | 10,000/- | ది.01-9-2025 నుండి ది.31-8-2028 అనగా 3 సంవత్సరములకు |
| 2. | 7/129 | 10.9×6 | 10,000/- | |
| 3. | 7/131 | 10.9×6 | 10,000/- | |
| 4. | 7/132 | 10.9×6 | 10,000/- | |
| 5. | 7/133 | 10.8×6 | 10,000/- | |
| 6. | 7/136 | 5×6 | 10,000/- | |
| 7. | 7/137 | 10.8×5.8 | 10,000/- | |
| 8. | 7/138 | 8×6 | 10,000/- | |
| 9. | 7/145 | 12×8 | 10,000/- | |
| 10. | 7/146 | 12×8 | 10,000/- | |
| 11. | 7/148 | 12×8 | 10,000/- | |
| 12. | 7/149 | 12×8 | 10,000/- | |

**కొన్ని ముఖ్యమైన షరతులు:-**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దెకాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు :

సం॥ కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

గుడివాడ
ది. 18-8-2025


# కాళేశ్వరం డ్యామ్ వలన అప్పుల పాలైన తెలంగాణ

● ఎల్లంపల్లి పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం ● చెక్కుచెదరని కాంగ్రెస్ హయాంలో నిర్మించిన డ్యాములు ● ముంపు ప్రాంతాల వారందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది ● రాష్ట్రవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**పెద్దపల్లి/ గోదావరిఖని,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారిన దృష్ట్యా ముఖ్యమంత్రి ప్రాజెక్టును నేరుగా పరిశీలించారు. ముఖ్యమంత్రికి స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. గోదావరి నదిలో పసుపు, కుంకుమ పుష్పాలు వదిలి నమస్కరించారు ముఖ్యమంత్రి. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన డ్యాములు చెక్కుచెదరకుండా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం డ్యామ్ వలన తెలంగాణ అప్పుల పాలయిందని తీవ్ర ఆరోపణలు చేశారు. భారీ వర్షాలు నేపథ్యంలో సంబంధిత యంత్రాంగాన్ని, అధికారులను అప్రమత్తం చేశామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల వారందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం అని భరోసా ఇచ్చారు. గోదావరి పరివాహక చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలతోనే ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# జిల్లాలోని కోర్టులకు ఇంచార్జ్ ఏ జి పి గా ఎ.డి.ప్రసాద్



**మైలవరం,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలోని అడిషనల్ జిల్లా కోర్టులకు,సబ్ డివిజనల్, జూనియర్ డివిజనల్ కోర్టులకు తదుపరి ఆర్డర్స్ వచ్చేవరకు మైలవరం ఏ జి పి గా ఉన్న న్యాయవాది ఏడి ప్రసాద్ కొనసాగుతారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు.ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ న్యాయవాదులను తొలగించి, తదుపరి ఏజీపీలు, జీపీలు నియమించే వరకు ఇంచార్జ్ ఏజిపి ఎడి ప్రసాద్ ఉంటారు.

# వంగవీటి రాధాకృష్ణ పరిస్థితి ఏంటి?



**విజయవాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** తెలుగుదేశం కూటమి ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్తోంది. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ఎప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. మరోవైపు టిడిపి తో మైత్రి విషయంలో పవన్ ఎప్పటికప్పుడు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. టిడిపి విషయంలో బాహటంగా వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారు కూడా. చివరకు రాజకీయ ప్రకటనలు చేయడంలో దూకుడుగా ఉండే మెగా బ్రదర్ నాగబాబు సైతం చాలా నియంత్రణగా మాట్లాడుతున్నారు. పార్టీ శ్రేణులను నియంత్రిస్తున్నారు. రాష్ట్రంలో ఏ విషయంలోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వకూడదని భావిస్తోంది కూటమి. చివరకు నేతలకు పదవులు ఇవ్వడంలో ఒక ఫార్ములాను అనుసరిస్తోంది. అందులో భాగంగా వంగవీటి రాధాకృష్ణకు మంచి పదవి ఇచ్చి.. కాపు సామాజిక వర్గానికి సరైన సంకేతం ఇవ్వాలని చూస్తోంది.

**చిన్న వయసులోనే అసెంబ్లీకి..** వంగవీటి మోహన్ రంగా వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు రాధాకృష్ణ. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యే అయ్యారు. 2004లో తొలిసారిగా రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2009 ఎన్నికలకు ముందు ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అటు తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓటమి ఎదురయింది. 2019 ఎన్నికలకు ముందు అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కానీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం దొరకలేదు. 2024 ఎన్నికల్లో మాత్రం కూటమి తరుపున ప్రచారం చేశారు. కూటమి అధికారంలోకి రావడంతో ఆయనకు తప్పకుండా పదవి దొరుకుతుందని అంతా భావించారు. కానీ ఎటువంటి ఛాన్స్ లేకుండా పోయింది.

**ఎన్నికలకు ఏడాది ముందు..** అయితే వంగవీటి రాధాకృష్ణకు పదవి ఇప్పుడే కాదని తెలుస్తోంది. ఇటీవల వంగవీటి మోహన్ రంగ విగ్రహాలపై దాడి ఘటనలు జరిగాయి. ఆ సమయంలో స్పందించారు వంగవీటి రాధాకృష్ణ. విగ్రహాలకు అభిషేకాలు చేశారు. ఈ క్రమంలో ఆయన ఆవేదనతో మాట్లాడారు. తనకు పదవులు ముఖ్యం కాదని.. వంగవీటి కుమారుడు అన్న బ్రాండ్ చాలునని వ్యాఖ్యానించారు. అయితే రాధా విషయంలో కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉంది. సరిగ్గా ఎన్నికలకు ఏడాది ముందు ఎమ్మెల్సీగా తీసుకొని.. అవసరం అనుకుంటే మంత్రి పదవి ఇచ్చేందుకు కూడా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# నేత్రదానం చేయడానికి ముందుకొచ్చిన జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు





**తిరుపతి ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు లో భాగంగా గురువారము తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తన నేత్రాలు దానం చేయడానికి, వారి తండ్రి నేత్రాలు కూడా దానం చేయడానికి నేత్రదాన పత్రాలు మీద సంతకాలు పెట్టి రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జె. రాధా, కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి, కి నేత్రదాన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తన చాంబర్లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ, చేసినారు. ఆయన మాట్లాడుతూ నేత్రదానం అనేది ఎన్నో ఎన్నో, దానాలు కన్నా, నేత్రదానం గొప్ప దానము అని తెలిపారు.మనం ఆరోగ్యంగా ఉండి, వయసు మీద పడిన తర్వాత, మనము వేరే ఒకరికి వెలుగు చూపించడానికి మన తదనంతరము మన కళ్ళను దానం చేయవచ్చును, కనుక ప్రతి ఒక్కరూ నేత్రాలు లేని వారికి తదనంతరం నేత్ర దానం చేయడం వలన నేత్రాలు లేని వారికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రుయా కంటి విభాగము విభాగాధిపతి డాక్టర్. చలపతి రెడ్డి అధ్వర్యంలో నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జె. రాధా , మాట్లాడుతూవారి కుటుంబ సభ్యులు, ఈ విధంగా ప్రభుత్వ వైద్యశాలలకు నేత్రాలు, అవయవాలు దానం చేయడం వలన పేద రోగులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయవాలను వారికి ఉచితముగా అమర్చడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. పుర ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే 8500880126 నెంబర్ కు సంప్రదించవచ్చును.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బన్సాల్, తిరుపతి జిల్లా, వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, వైద్యాధికారులు, ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## టీడీపీకి చంద్రబాబు కొత్త రక్తం.. వ్యూహం అదరాల్సిందే..!

ఎప్పటికప్పుడు పార్టీని చైతన్యం చేయడంతోపాటు.. పార్టీలో నూతనోత్తేజం నింపే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబు.. మరోసారి యువ రాగం వినిపించారు. త్వరలోనే పార్టీ సంస్థా గత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ దఫా తొలిసారి.. పార్టీ పార్లమెంటరీ వారీగా ఎన్నికలు నిర్వహించి నాయకులకు పదవులు ఇవ్వనున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే పార్టీలో పదవులుఈ దఫా కూడా.. యువతకు ఇవ్వనున్నట్టు చంద్రబాబు చెప్పారు. దాదాపు 40 శాతం మంది యువతకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇటీవల నాయకులతో నిర్వహించిన.. వీడియో కాన్ఫరెన్సులో ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీలో ఇప్పటికే సీనియర్లు చాలా మందికి పదవులు ఇచ్చామన్న చంద్రబాబు.. వారి పనితీరుపై అసంతృప్తి ఉందన్నారు. ఎవరూ పార్టీ కోసం పెద్దగా కష్టప డుతున్న దాఖలాలు కనిపించడం లేదని అంటున్నారు. ఈ క్రమంలోనే యువతకు అవకాశాలను కల్పించడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరోసారి పరు గులు పెట్టించేందుకు సిద్ధమవుతున్నట్టు చంద్రబాబు చెప్పారు. దీనికి సంబంధించి రెండు సూత్రాల ఫార్ములాను కూడా చంద్రబాబు వెల్లడించారు. 1) ఇప్పటికే పార్టీలో ఉండి, పార్టీకోసం పనిచేస్తున్న యువ త: వీరికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. మరింతగా పనిచేసే సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. దీంతో వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మరింత పుంజుకుని అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. 2) కొత్తగా యువతను చేర్చుకుని: పార్టీలోకి కొత్తగా మరింత మంది యువతను చేర్చుకునేందుకు చంద్ర బాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే.. వీరిని ఉన్నతస్థాయి విద్యావంతుల నుంచి ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఉద్యోగం చేస్తున్నవారు.. ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నవారిని పార్టీలోకి చేర్చుకుంటారు. తద్వారా.. వీరికి డిజిటల్ బేస్డ్ బాధ్యతలను అప్పగిస్తారు. వీరు ఇంటి నుంచి పనిచేసుకున్నా అంగీకరించ నునట్టు చంద్రబాబే స్వయంగా వెల్లడించారు. మొత్తంగా.. ఈ రెండు రకాల మాధ్యమాల ద్వారా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రజల్లోకి వెళ్లడంతోపాటు.. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే రెడ్ కార్పెట్ ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు.

### ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వాణిజ్య విభాగ అధ్యక్షులుగా

## పచ్చిపులుసు వెంకట శివ ప్రసాద్ నియామకం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ బీజేపీ నాయకులకు మంచి రోజులు వచ్చాయని చెప్పొచ్చు. ఎన్నోఏళ్ళు గా పార్టీని నమ్ముకొని బలోపేతం చేస్తున్న ఒక్కొక్కరికి సముచిత స్థానం దక్కుతుంది. విజయవాడ రాజకీయ చరిత్రలో మొట్టమొదటి సారిగా చరిత్రని తిరగరాసిన పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే ఘన విజయం బీజేపీ నాయకులకు కొత్తవూపిరి పోసింది. ఇప్పుడు దానిలో భాగంగా సీనియర్ పశ్చిమ బీజేపీ నాయకులు ఎన్టీఆర్ జిల్లా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పచ్చిపులుసు శివ రామ ప్రసాద్ ని జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు గా గురువారం నియమించారు. అలాగే నియామక పత్రం అందించారు. జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కి , రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కి , రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ కి పచ్చిపులుసు వెంకట శివ ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం చేయడానికి, ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తనవంతు కృషి చేస్తానని పచ్చిపులుసు శివ ప్రసాద్ అన్నారు.

## గిడుగు వాడుక భాష తెలుగు గొడుగు




తెలుగు వ్యావహారిక భాషా
ఉద్యమ పితామహుడు గిడుగు
వాడుక భాషకు వన్నె తెచ్చిన
యోధుడు తెలుగు వెలుగు
గొడుగు
ఉదయించే సూర్యుని రీతిలా
ఉద్యమించినాడు ఉప్పెనలా
రామమూర్తి ముందడుగు వేసెను
వాడుక భాషకు జీవం పోసెను
రామమూర్తి గారి ఆరాటము
అసమానము వారి పోరాటము
గ్రాందిక భాషకు స్వస్తి పలికి
పంచెను తల్లి భాష అమృతము
గిడుగు వారి జన్మదినమే
తెలుగు భాషా దినోత్సవము
తెలుగు వారికి పర్వదినమే
సంబరము తాకాలి అంబరము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో గడపాలి

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ● 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మట్టి విగ్రహానికి సతీసమేతంగా పూజలు ● బొజ్జగణపయ్యకు పట్టువస్త్రాలు సమర్పణ ● ఘన స్వాగతం పలికిన డూండీ గణేష్ సేవా సమితి నిర్వాహకులు ● ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులతో పాటు పూజలో పాల్గొన్న నిర్వాహకులు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికి శుభం కలిగించి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆశీస్సులు అందించాలని కోరుతూ ఎంపీ కేశినేని శివనాథ్–కేశినేని జానకి లక్ష్మి దంపతులు 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం పశ్చిమ నియోజక వర్గం సితార సెంటర్ లేబర్ కాలనీ గ్రౌండ్ లో డూండీ గణేష్ సేవా సమితి ఏర్పాటు చేసిన 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మట్టి విగ్రహానికి ఎంపీ కేశినేని శివనాథ్ సతీసమేతంగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. బొజ్జగణపయ్య పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్–జానకి లక్ష్మి దంపతులకు నిర్వహకులు ఘన స్వాగతం పలికారు.. ఎంపీ కేశినేని శివనాథ్–జానకి లక్ష్మి దంపతులతో పాటు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, డూండీ గణేష్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డూండీ రాకేష్ తో పాటు సభ్యులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పురోహితుల వేద మంత్రోచ్చారణ మధ్య ఉత్సవ వినాయక విగ్రహానికి ఎంపీ కేశినేని శివనాథ్ కొబ్బరి కాయ కొట్టి తొలి పూజ నిర్వహించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి విగ్రహానికి సతీసమేతంగా పూజలు నిర్వహించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఆ విఘ్నేశ్వరుడు ఎలాంటి విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి ఆశీస్సులు అందించాలని, విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వుండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆ వినాయకుడి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మరింతగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. భక్తుల ఇబ్బందులను గమనించి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు చొరవతీసుకున్న ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి సభ్యులు కొత్త ముక్తేశ్వరరావు, దర్శి సుబ్బారావు, పేర్ల రవి, నంబూరు నాగేశ్వరరావు, సామ చైతన్య, ఆలపాటి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, మూరబోయిన రాంబాబు, శాప్ డైరెక్టర్ సంతోష్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సాయి చరణ్, ఐటిడిపి చైతన్య, టి.ఎన్.ఎస్.ఎఫ్ మోడీ రాజు, యూనిట్ ఇన్చార్జ్ నారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మహోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి

### వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవాలలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 48వ డివిజన్ రాయప్ప రాజు వీధిలోని ఉమాపుత్ర సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 44వ డివిజన్ లేబర్ కాలనీ మసీదు వీధిలోని శ్రీ విగ్నేశ్వర ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 45వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీలోని లక్ష్మి నగర్ కాలనీ గణేష్ సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 43వ డివిజన్ ఊర్మిళా నగర్ లోని వైయస్ ఆర్ విగ్రహం వద్ద శ్రీ బాల విగ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 43వ డివిజన్ ఊర్మిళా నగర్ లోని దుర్గమ్మ కొట్టు వద్ద శ్రీ వర సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 42వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ లోని వెలంపల్లి శ్రీనివాసరావు నగర్ వద్ద శ్రీ విగ్నేశ్వర సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 40వ డివిజన్ భవానీపురం లారీ స్టాండ్ నందు భవానీపురం లారీ సప్లయర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 40వ డివిజన్ ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ టిటిఐఎ స్కూల్ వద్ద విజయ గణపతి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని శ్రీ విగ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక 52వ డివిజన్ మల్లికార్జున పేట సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి అడ్డ రోడ్ వద్ద న్యూ విగ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో మరియు పలు వినాయక చవితి పందిర్లలో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. న్యూ రాజరాజేశ్వరిపేట జిమ్ రోడ్ లో నిర్వహించిన వినాయక చవితి మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్

### లేబర్ కాలనీ గ్రౌండ్ లో మహాగణపతిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార సెంటర్ దగ్గర గల లేబర్ కాలనీ గ్రౌండ్ లో డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి మట్టి విగ్రహాన్ని దర్శించుకునేందుకు బుధవారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీశా, డూండీ గణేష్ సేవా సమితి వ్యవస్థాపన అధ్యక్షులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ లతో కలిసి స్వాగతం పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా భక్తుల సౌలభ్యం కోసం వినాయకుడి మండపాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలపటంతో పాటు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి శ్రీ కార్యసిద్ధి మహాశక్తి గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, టీడీపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర నూర్ బాషా, దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, రాష్ట్ర నాగవంశం సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరిపి ఈశ్వర్ లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరంలో పలుచోట్ల వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 : (వార్తా ప్రభ ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లలో సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పాల్గొని గణపతికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పందిళ్ళ నిర్వాహకులు ఆకుల శ్రీనివాస్ ను ఉచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఎంతో భక్తితో చేసుకునే వినాయక చవితి పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఊర్మిళ నగర్ వద్ద శ్రీ బాల సిద్ధి గణపతి సేవా సమితి ఆహ్వానం మేరకు అక్కడి వినాయక చవితి ఉత్సవాల్లో ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### తుఫాన్ అధిక వర్షాలు కారణంగా సాధారణ పద్ధతిలో ముందస్తుగా క్యూ లైన్ పనులు లాంఛనంగా ప్రారంభం







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే దసరా ఉత్సవాల ప్రారంభిం చడానికి లాంఛనంగా ప్రారంభించాల్సిన క్యూ లైన్ పనులు ముందు జాగ్రత్తగా గురువారం లాంఛనంగా ప్రారంభించారు .దానిలో భాగంగా 2025 దసరా మహోత్సవములు కొండ కింద మరియు కొండపైన అన్ని క్యూ లైన్ పనులు ప్రారంభమునకు తొలి పూజ తో పనులు ప్రారంభం అయ్యాయి. దేవస్థాన వైదిక కమిటీ ఆధ్వర్యంలో కార్యనిర్వాహణాధికారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి తొలి పూజ చేసి పనులు ప్రారంభించారు. వాతావరణము చక్కబడిన తర్వాత దసరా అన్ని పనులపై సమగ్ర నివేదికతో కార్యనిర్వాహణాధికారి, వైదిక కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ అధికారులు తో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారితో ముఖాముఖి మరియు ప్రెస్ మీట్ అతి త్వరలో నిర్వహించబడునని అధికారులు తెలిపారు.

### హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ నూతన చైర్మన్‌గా తిరుపతికి చెందిన దాసరి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూధర్మ పరిరక్షణ ట్రస్ట్ నూతన చైర్మన్ గా తిరుపతి కి చెందిన దాసరి శ్రీనివాసులు నియమితులైయ్యారు. సీతానగరం శ్రీ అంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న ట్రస్ట్ కార్యాలయంలో ఆయన గురువారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం శ్రీనివాసులు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) వి.కె శీనా నాయక్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఆయనకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, ఈఓ అమ్మవారి లామినేషన్ ఫోటో జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రజలకు దోమల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**విజయవాడ నగర పాలక సంస్థ ధ్యానచంద్ర హెచ్ యం**




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు దోమల వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తెరెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం శాఖాధిపతులతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో కమిషనర్ మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల దృశ్య, మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ, మూడు షిఫ్ట్ లలో 24 గంటలు పని చేస్తూ, రోడ్ల పైన నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తీసేయాలని కమిషనర్ ఉన్నారు. ప్రజారోగ్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉంటూ నిల్వ ఉన్న నీళ్లలో యాంటీ లార్వే ఆపరేషన్లు నిర్వహిస్తూ దోమల ఉత్పత్తును ఎక్కడికక్కడ నిలిపివేయాలని, దోమలను నిర్మూలించాలని, దోమల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సర్వేలెన్సు ద్వారా ఖాళీ స్థలాలలో నీటి నిల్వలను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దోమల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తెలిత్తనివ్వకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ యాంటి లార్వే ఆపరేషన్లు, ఫాగింగ్ నిర్వహిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# రైతు సంఘం నాయకులపై పెట్టిన కేసు కొట్టివేత



మైలవరం: ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)రైతు సంఘం నాయకులు, పలువురు రైతులపై పెట్టిన కేసును మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం కొట్టివేశారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మద్దతు ధర ప్రకటించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని 2022 సంవత్సరంలో మండలంలోని పుల్లూరులో జాతీయ రహదారి వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.దీనిపై పోలీసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వద్ద సభ్యులు పివి ఆంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు లంక వెంకటేశ్వరరావు, చిలుకూరు సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీరామ్ రెడ్డి, మరికొందరు రైతులు కలిపిమొత్తం 12 మందిపై కేసు నమోదు చేశారు. సిపిఎం పార్టీ కి చెందిన న్యాయవాది రావూరి రమేష్ బాబు రైతు సంఘం నాయకుల పక్షాన వాదనలు వినిపించారు.వాదనలు విన్న మైలవరం జూనియర్ సివిల్ జడ్జి ఎం శైలజ గురువారం కేసును కొట్టివేశారు.దీంతో రైతు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యతోనే పేదరిక నిర్మూలన

# ఎంబిబిఎస్ సీటు సాధించిన దినేష్ కు రూ.50 వేలు ఆర్థిక సాయం

**వైఎస్సీపీ నేత రమణారావు**



అమలాపురం ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్యతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందన్నది డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానంతో ప్రతి ఒక్కరూ విద్యలో ఉన్నతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సీపీ సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కోరారు.అయినవిల్లి మండలం నేదునూరు పెదపేటకు చెందిన నామాడి శ్రీనివాస్ కుమారుడు దినేష్ నీట్ లో మంచి ర్యాంకు వచ్చి ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన దినేష్ ను రమణారావు సత్కరించారు.దినేష్ కు రమణారావు దుశ్శాలువా కప్పి అభినందించి ప్రోత్సాహకంగా రూ.50 వేలు చెక్కును రమణారావు దినేష్ కు అందించి మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు సరెళ్ళ రామకృష్ణ,పరమట రాజశేఖర్,గంటా లక్ష్మీ ప్రసాద్,షేక్ బాబ్జి,ఎన్.శ్రీనివాస్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత

**డాక్టర్ వెలగా జోషి**

**నేత్రదాన అవగాహన ప్రదర్శనశాల ప్రారంభం**



విజయవాడ, ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)"నేత్రదానం ప్రతి ఒక్కరి బాధ్యత. దేశంలోని నల్లగుడ్డు అంధత్వం ఉన్నవారికి చూపుని ప్రసాదించి వారికి నూతన జీవితాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ తోడ్పడాలి" అని ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, డా॥బిఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డా?వెలగా జోషి పేర్కొన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలోని నేత్రదాన ప్రచార పక్షోత్సవాల సందర్భంగా నాస్తికకేంద్రం ఏ.సి. కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటైన నేత్రదాన అవగాహన ప్రదర్శనశాలను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేత్రదానంతో చూపు పొందేవాళ్ళు మన దేశంలో 35 లక్షల మంది ఉన్నారన్నారు. వీరి చీకటి జీవితాలు కేవలం నేత్రదానంతో కాంతివంతంగా మారతాయన్నారు. కాని సమాజంలో రకరకాల మూఢనమ్మకాలు, అపోహలు, నిర్లిప్తత కారణంగా నేత్రదానం చేసేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటున్నారన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలసికట్టుగా కృషి చేస్తే నల్లగుడ్డు అంధత్వం నివారణ చాలా సులువు అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ద్వారా దాదాపు 900మందికి చూపుని ప్రసాదించిన డా॥సమరంగారిని, తక్కిన యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. తొలుత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను తిలకించిన అనంతరం డా?వెలగా జోషి తన కళ్ళను దానం చేస్తున్నట్లుగా నేత్రదాన ప్రతిజ్ఞా పత్రాన్ని నింపి ఇచ్చారు. ఈ నేత్రదాన అవగాహన ప్రదర్శనశాల నాస్తికకేంద్రం ఏసి కాన్ఫరెన్స్ హాలులో సెప్టెంబరు 8వరకు విద్యార్థులు, ప్రజల సందర్శనార్థం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవలసిందిగా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా?సమరం కోరారు. రేపటి నుండి అంటే విద్యార్థులకు నేత్రదానంపై వ్యాసరచన, చిత్రనేఖనం, స్లోగన్, పాటల పోటీలు, క్విజ్ నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వివరాలకు 9704020303ను సంప్రదించమని కోరారు. ఈ నేత్రదానం అవగాహన ప్రదర్శనశాల ప్రారంభ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి రశ్మి, ఐ బ్యాంక్ మేనేజర్ డి. రవి తదితరులు పాల్గొన్నారు.

# పెదనలో పర్యటించిన జిల్లా ఎస్పీ గంగాధర్ రావు

**చవితి ఉత్సవాల నిర్వాహకులకు పలు సూచనలు**



పెదన ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)వినాయక విగ్రహ పందిళ్ళ వద్ద తీసుకోవలసిన చర్యలు నిమజ్జన సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు గురించి ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులకు సూచనలు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు పలు సూచనలు చేసారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పందిళ్లు నిమజ్జన కార్యక్రమాల భద్రతా ఏర్పాట్లపై గురువారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని కప్పలదొడ్డి చిన్న ఆకులమన్నాడు తోట మూల సెంటర్ లో ఉన్న రెండు విగ్రహాలు తులసీ థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం వద్ద గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మండపాల వద్ద భద్రత చర్యలు, భక్తుల రాకపోకలు ప్రజా శాంతిభద్రత నిమజ్జన సమయంలో పాటించవలసిన నిబంధనల గురించి పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అనేక సూచనలు చేశారు.గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్పీ మాట్లాడుతూవినాయక విగ్రహ మండపాలు పందిళ్ళ వద్ద అగ్ని మాపక పరికరాలు, సురక్షితమైన విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చాలి.దీపాలు వెలిగించే సమయంలో ఎలాంటి అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి లన్నారు.పందిళ్లలో ఎటువంటి మంట మండించే పదార్థాలను వాడరాదు. ప్రతిరోజు రాత్రి సమయంలో కమిటీ సభ్యులలో ఒకరు బాధ్యత తీసుకొని అక్కడే నిద్రించవలసి ఉంటుందన్నారు.నిమజ్జనం ఊరేగింపు త్వరగా ప్రారంభించి పూర్తి చీకటి కాకముందే ముగించాలి. ఇది సక్రమమైన మార్గాలలో వెళ్లేందుకు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులను అప్రమత్తం చేస్తూ ఉంటాము.భక్తుల భద్రత ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే ప్రదేశాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక వాలంటీర్లను నియమించి, పోలీసులు కమిటీ సభ్యులతో సమన్వయం కలిగి ఉండాలి.ట్రాఫిక్ నియంత్రణ మండపాల వద్ద వాహనాలు నిలిపివేయకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు కేటాయించాలని కమిటీ సభ్యులను సూచించారు. ర్యాలీలు శోభాయాత్రల సమయంలో ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయాలని తెలిపారు. వినాయక విగ్రహ నిమజ్జనం 3, 5, 7, 9 వ రోజున అధిక శాతం విగ్రహాల నిమజ్జనం జరుగుతుంది. అప్పటివరకు దాని భద్రత పూర్తిగా కమిటీ సభ్యులే తీసుకోవాలి.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనాలను ఏ ప్రదేశాలలో నిర్వహించాలి అనేది అన్ని శాఖల సమన్వయంతో రూపొందించడం జరిగింది. కనుక ఆ ప్రదేశాలలోనే అందరూ నిమర్జనం చేయాలి.వినాయక విగ్రహం ఊరేగింపు ఏ మార్గం గుండా వెళుతుంది ఆ మార్గాలలో గతంలో ఏమైనా సంఘటనలు జరిగాయా అనే వాటిని దృష్టిలో ఉంచుకొని దానికి తగిన విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది.వినాయక విగ్రహాల నిమర్జనం ఊరేగింపుకు సంబంధించి ప్రతి ఒక్క అంశాన్ని పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతిక్షణం మోనిటర్ చేస్తూ ఉన్నాం. కనుక ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాము.మతసామరస్యం వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో అన్ని మతాల వారూ కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన రావెళ్ల కృష్ణ.

**24వ వర్ధంతి సభలో వక్తల నివాళులు.**

**సేవాసమితి ద్వారా దుస్తులు పంపిణీ, నగదు సహాయం.**



చల్లపల్లి : ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రావెళ్ల కృష్ణ అని పలువురు వక్తలు కొనియాడారు. చల్లపల్లి మండల టీడీపీ నేత రావెళ్ల కృష్ణ 24వ వర్ధంతిని రావెళ్ల కృ ష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. మంగళాపురం గ్రామంలోని కృష్ణ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీగా మేకావారిపాలెంలోని ఆర్కే కన్వెన్షన్ కు చేరుకున్నారు. కన్వెన్షన్ హాలులో రావెళ్ల కృష్ణ సంస్మరణ సభను నిర్వహించారు.టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, యువనేత మండలి వెంకట్రామ్ లు మాట్లాడుతూ, మరణించి 24 సంవత్సరాలు అయినా రావెళ్ల కృష్ణ పేదప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచి ఉన్నారని తెలిపారు. మంగళాపురం గ్రామ అభివృద్ధికీ, పేదప్రజల కోసం రావెళ్ల కృష్ణ చేసిన కృషిని సభలో వక్తలు గుర్తుచేశారు. రావెళ్ల కృష్ణ ఆశయాలను కొనసాగిస్తూ కుమారులు రావెళ్ల ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ లు పార్టీకి వెన్నుదన్నుగా నిలవటమే కాకుండా పేదలకు సాయమందించటం స్ఫూర్తిదాయకమన్నారు.





సేవాసమితి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వెంకట్రామ్ అభినందించారు. తొలుత నేతలు రావెళ్ల కృష్ణ సిలికాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.** రావెళ్ల కృష్ణ వర్ధంతి సందర్భంగా కుమారులు రావెళ్ల ఉదయకుమార్, ప్రవీణ్ కుమార్ ల దాతృత్వంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు 30 మందికి దుస్తులను పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థినీ విద్యార్థులకు, టీడీపీ కార్యకర్తకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు మొత్తంగా రూ.38 వేల ఆర్థికసహాయం చేశారు. ఏఎంసీ, డీసీ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లను అతిధుల చేతులమీదుగా సన్మానించారు.సేవాసమితి కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావెళ్ల కృష్ణ సతీమణి రావెళ్ల సుజాత, డీసీ చైర్మన్లు నిడమానూరి దిలీప్ కుమార్, అయినపూడి భానుప్రకాష్, మాజీ చైర్మన్ నూకల లక్ష్మయ్య, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, వీరమాచినేని భవానీప్రసాద్, తాతినేని చినపూర్ణ, రావి నాగేశ్వరరావులు ప్రసంగించగా, సొసైటీ చైర్ పర్సన్లు గుత్తికొండ వంశీకృష్ణ, మల్లుపెద్ది దుర్గామహేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం, పరుచూరి కమలాకరరావు, చంద్ర వెంకటేశ్వరరావు, మోర్ల శివ, వాసిరెడ్డి రాకేష్ లతోపాటు చల్లపల్లి మండలంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బెజవాడ బార్ అసోసియేషన్ లో వైభవపేతంగా వినాయక చవితి ఉత్సవాలు.

**పెద్ద ఎత్తున అన్న సమారాధన**

**ఘనంగా నిమజ్జనానికి వినాయకుని కృష్ణా నదికి తరలింపు**





విజయవాడ లీగల్, ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) వినాయక చవితి సందర్భంగా డి బెజవాడ బార్ అసోసియేషన్ లో వినాయకునికి పందిరి ఏర్పాటు చేసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతిని ప్రతిష్టించి పాలవెల్లి ఏర్పాటు చేసి బి బి ఏ జనరల్ సెక్రెటరీ కె.వి రంగారావు కుటుంబము మరియు సీనియర్ న్యాయవాది చిన్నం రామకృష్ణ కుటుంబం పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ ప్రెసిడెంట్ ఏకే బాషా గారు 21 కేజీల లడ్డుని మరియు సీనియర్ న్యాయవాది శాఖమూరి పూర్ణచంద్ర రావు 5 కేజీల లడ్డుని స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ పాల్గొని ఈ విధంగా అందరం మట్టి గణపతిని పూజించి భూమాతని కాపాడుకుందాం అని చెప్పారు. బి బి ఏ ప్రెసిడెంట్ ఏకే భాషా మాట్లాడుతూ ప్రతిరోజు వాదులు, ప్రతివాదులు తరపున కోర్టులో కేసులు వాదించుకునే మేము ఇలా అందరం ఒకటే చోట కలిసి పండగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులు బాలాజీ, జె పి, గంధం శ్రీనివాసరావు, మల్లేశ్వర రావు, కందుల శ్రీనివాసరావు తదితరులు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని స్వామివారి కథను భక్తిశ్రద్ధలతో విని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. రెండో రోజు అయినా ఈరోజు భారీ ఎత్తున 2000 మందికి కోర్టు ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం మరియు వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతికి నైవేద్యంగా పెట్టిన మూడు లడ్డులను వేలంపాట వేశారు ఈ వేలం బాటలో బార్ ప్రెసిడెంట్ కె భాషా స్వామివారికి సమర్పించిన 21 కేజీల లడ్డుని వేలం బాటలు ప్రముఖ న్యాయవాది గోలి నర్సింహారావు 21 వేలకు దక్కించుకున్నారు మరియు ఐదు కేజీల లడ్డుని రవి కృష్ణ , రెండు కేజీల లడ్డుని శ్రీమతి వసుంధర లు వేలం పాటలు దక్కించుకున్నారు తదుపరి తీన్మార్ డీజే మేల తాళాలతో గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ సత్యానంద్ మరియు ఇతర గౌరవ న్యాయమూర్తులు, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఏకే బాషా, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ అజయ్ కుమార్ మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదుల సమక్షంలో స్వామివారిని అంగరంగ వైభవంతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుగా కృష్ణా నదికి తీసుకువెళ్లినట్లు ఒక ప్రకటనలో బీ.బీ.ఏ. తెలిపింది.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి - గౌరవ జడ్జి శైలజ



మైలవరం: ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,మైలవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.శైలజ అన్నారు.స్థానిక స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు దానివల్ల జరిగే అనర్థాలు, చట్టాలలో శిక్షలు బాల్యంలోనే గర్భం దాల్చడం వంటి అంశాలపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జడ్జి శైలజ హాజరయ్యారు.మైలవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుద్ధవరపు వెంకట్రావు అధ్యక్షత జరిగిన సదస్సులో శైలజ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా వచ్చే సమస్యలు,పిల్లలపై లైంగిక వేధింపులు, ఫోక్సో యాక్ట్ శిక్షలు గురించి తెలియజేశారు. మైలవరం ఎస్సై కె.సుధాకర్,ఏపీపీ కృష్ణ కిషోర్, జూనియర్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ హైమావతి,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి టి కిషోర్, ప్రస్తుత మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. రమేష్ బాబు,జి. శ్రీనివాస రావు న్యాయవాదులు దినేష్ తనూజ్ ,మహిళా న్యాయవాది తదితరులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

# గోరక్షణ కోసం మెరుగైన కార్యాచరణ

**(సి.హెచ్. ప్రతాప్)**

భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న స్థానాన్ని వర్ణించడం అవసరమే కాదు, గౌరవించకపోవడమే పాపం. ఆధ్యాత్మికత, ఆచారాలు మాత్రమే కాదు %–% గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రైతు జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో గోవుల పాత్ర అమూల్యం. అయినా వాస్తవం ఏమిటంటే, గోసంరక్షణలో ప్రభుత్వం, పరిపాలనా వ్యవస్థ ఘోరంగా విఫలమవుతోంది.2017లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 'గోసంతతి పరిరక్షణ నియమావళి' రాజ్యాంగంలోని 48వ అధికరణానికి అనుగుణంగా రూపొందించబడింది. ఆవులు, ఎద్దులు, దూడలు, బర్రెలు, ఒంటెలను మాంసం కోసం వధించడం, సంతలలో విక్రయించడం, మతాచారాల పేరిట బలి ఇవ్వడం నిషేధమని చట్టం స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ చట్టం రూపొందించినప్పటికీ, అమలులో మాత్రం అది పూర్తిగా నిర్వీర్యమైపోయింది.20వ లైవ్‌స్టాక్ సెన్సస్ (2019) ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 1.23 కోట్ల పశువులు ఉన్నాయి. అందులో గోసంతతి %–% సుమారు 46 లక్షలు, మేషాలు (గొర్రెలు) %–% సుమారు 48 లక్షలు, ఆవులు %డ% ఎద్దులు కలిపి %–% గత దశాబ్దంలో 8% తగ్గుదల నమోదు కావడం ఆందోళనకరం.పాల ఉత్పత్తి %–% సంవత్సరానికి సుమారు 56 లక్షల టన్నులు, ఇందులో 40% వరకు గోపాలను ఆధారపడి ఉంటుంది. ఈ గణాంకాలు రాష్ట్రంలో గోసంరక్షణ ఎంత ప్రధానమో చెబుతున్నాయి. కానీ వాస్తవానికి గోశాలలు తగిన నిధులు లేక మూతపడుతున్నాయి. విసర్జిత పశువులు వీధులపై తిరుగుతుండగా, అక్రమ రవాణా, వధశాలలు ఆగడాలు కొనసాగిస్తున్నాయి.దేశవ్యాప్తంగా పశు సంతలు ఇప్పటికీ గోమాతల రక్తంతో తడుస్తున్నాయి. అక్రమ రవాణా, వధలు, అనాథగా తిరుగుతున్న పశువులు %–% ఇవన్నీ పరిపాలనా నిర్లక్ష్యానికి బలమైన నిదర్శనాలు. గోశాలలు క్షీణావస్థలో ఉండగా, పశు పాలకులు కష్టాల్లో కూరుకుపోతున్నారు. గోసంరక్షణ అనే పవిత్రమైన కర్తవ్యం రాజకీయ నినాదాలకే పరిమితమైపోతోంది.ఇకనైనా ప్రభుత్వం చర్యలు మాటల్లో కాక, చేతల్లో చూపించాలి. అక్రమ రవాణా, వధశాలలపై ప్రత్యేక దళాలు ఏర్పాటు చేయాలి.పశు పాలకులకు శిక్షణ, మేతభూముల సంరక్షణ వంటి అంశాలను విధానపరంగా బలోపేతం చేయాలి. గోసంరక్షణలో విఫలమవుతున్న అధికారులను కఠినంగా శిక్షించాలి. అక్రమ రవాణా, వధశాలలపై ప్రత్యేక దళాలను నియమించి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఆధునిక సాంకేతికతతో పశువుల నమోదు, పాస్‌బుక్ విధానం, స్థానిక పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. గోశాలలకు తగిన నిధులు, వైద్య సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి.గోరక్షణ మతపరమైన భావోద్వేగం కాదు. ఇది పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ జీవనోపాధి, జాతీయ సమగ్రతకు మూలస్తంభం. పంచగవ్య ఉత్పత్తులు రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా రైతులకు ఆశీర్వాదం. సేంద్రీయ వ్యవసాయం బలోపేతం కావాలంటే గోవుల ఆధారిత వ్యవస్థను రక్షించడమే మార్గం.చివరగా చెప్పాల్సిందల్లా – గోమాతను కాపాడటం కేవలం భక్తి కాదు, అది దేశభక్తి. నిర్లక్ష్యం, అవినీతి, రాజకీయ లాభాలు గోసంరక్షణను నిర్వీర్యం చేస్తున్నాయి. ఈ దుర్వ్యవస్థకు శాశ్వత ముగింపు పలకాలని సమాజం డిమాండ్ చేయాలి. కఠిన చర్యలు, కఠోర శిక్షలు, సమగ్ర పర్యవేక్షణ అమలు చేసినప్పుడే గోమాతకు న్యాయం, రైతుకు భరోసా, దేశానికి సుస్థిర భవిష్యత్తు లభిస్తాయి.

# పెరికిడు వంతెన దగ్గర ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 9(వార్తాప్రభ) బాపులపాడు మండలం పెరికిడు వంతెన దగ్గర వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయటం జరిగింది. పూజారి శశిధర్ శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ లక్ష్మీనరసింహమూర్తి దంపతులు, అంబళ్ళ వీరేంద్ర మణికుమార్ దంపతులు, మాచర్ల గిరిబాబు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# శ్రీ అన్నపూర్ణ సమేత ఓంకారేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాగిత...




కృత్తివెన్ను, ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) కృత్తివెన్ను మండలం చెరుకుమిల్లిలో ఇటీవలి నూతనంగా నిర్మించిన అన్నపూర్ణా సమేత ఓంకారేశ్వర స్వామి వారిని దర్శించుకొని, అభిషేకముల అనంతరం తీర్థ ప్రసాధములు స్వీకరించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.ఆలయానికి విచ్చేసిన శాసనసభ్యుల వారిని సత్కరించిన ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు. గ్రామంలో జరుగుతున్న గణ పతి నవరాత్రుల మంటపాలను సందర్శించి, రామాలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ కమిటీ వారు ఎంఎల్ఏ ని ఘనంగా సన్మానించారు.

# శక్తిపీఠం - ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి బ్రహ్మోత్సవాలు

నారాయణపేట ఆగస్టు 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) శక్తి పీఠం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ మహా గణపతి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు 2వ రోజు తేది గురువారము, భాద్రపద శుద్ధ పంచమిని పురస్కరించుకొని శక్తిపీఠం శ్రీ మహాగణపతికి స్వామి వారికీ ఉదయం 10:00 గంల కు విశేష పంచామృత అభిషేకం మరియు అపామార్గ పత్రార్చన సంకటహర గణపతి హవనములను ప్రముఖ కృష్ణయజుర్వేద స్మార్త పండితులు ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి చే తదితర కార్యక్రమములను నిర్వహింపజేశారు. ఇట్టి పూజ హవనాది కార్యక్రమములో సపార్ లక్ష్మీబాయి విఠల్ రావు దంపతులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో
# వైభవంగా వినాయక చవితి వేడుకలు





గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డు లోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముహూర్త సమయమైన బుధవారం ఉదయం 11.05 నిమిషాలకు వేద పండితులు కపిలవాయి గోపాల శాస్త్రి మంత్రో చ్ఛరణల మధ్య స్వామి వారి నవరాత్ర ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ వర్షాలు కురుస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈ.వో. యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) తెలియజేశారు. సెప్టెంబర్ 4వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణ మూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**రెండో రోజున మహాగణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు..** గుడివాడ పట్టణంలో ప్రాముఖ్యమైన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు గురువారం శ్రీ మహాగణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల మూడో రోజు శుక్రవారం శ్రీ హేరంబ గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈ.వో. యార్లగడ్డ వాసు తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# పండగ వేల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై ఎమ్మెల్యే రాము హర్షం..



గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : అవగాహన రాహిత్యంతో గత ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగిన వినాశనాన్ని అందరం చూసామని.. అవగాహనతో కూడిన పాలన చేస్తే జరిగే మంచిని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఎమ్మెల్యే రాము మీడియా ద్వారా తన స్పందన తెలియచేశారు. సమాజ ఉన్నతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సీఎం చంద్రబాబు మార్గదర్శకంలో.. ప్రజలకు మంచి చేయాలని పరితపించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్... భావితరాల కోసం గొప్పగా ఆలోచించే మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేయడం సంతోషకరమన్నారు. ఏడాది వ్యవధిలోనే 16వేల, 437 టీచర్ పోస్టులను భర్తీ చేస్తూ కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను నిరూపించుకుందన్నారు. గత వైకాపా పాలనలో యువతను మభ్యపట్టడమే కాకుండా, ఐదేళ్లపాటు బిల్డప్పులు ఇస్తూ కాలం గడిపారని, చివరి ఏడాది తూతూ మంత్రంగా డీఎస్సీ పేరుతో నాటకాలు ఆడారని ఎమ్మెల్యే రాము విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి చిన్న విషయానికి ప్రాముఖ్యతనిస్తూ.. విద్యాభివృద్ధికి లోకేష్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన వనరులు ఉన్న, ఉపాధ్యాయుల కొరత కారణంగానే విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వం మాదిరి ఫోటోలు పిచ్చితో కాకుండా.. ప్రతి ఒక్కరి మంచి చేయడమే సంకల్పంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.

## లయన్స్ క్లబ్ ప్రగతి ఆధ్వర్యంలో 5వేల మంది చిన్నారులకు నేత్ర వైద్య చికిత్సలు

**-అధ్యక్షుడు మాదాల సురేష్..**



గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : స్థానిక ఏలూరు రోడ్డులోని ఆర్ సి యం పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలను గురువారం ఉదయం నిర్వహించారు. ఉయ్యూరు రోటరీ ఐ సెంటర్ వైద్యులు విద్యార్థులకు చికిత్సలు అందించారు. పరీక్షలను క్లబ్ పెద్దలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాదాల సురేష్ మాట్లాడుతూ.. గుడివాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని 6 నుండి 10 చదువుతున్న 5వేల మంది చిన్నారులకు నేత్ర పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని.. ఇప్పటివరకు 3వేల మందికి చికిత్సలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైన చిన్నారులకు ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో లయన్స్ ప్రగతి కార్యదర్శి కేశవరావు, కోశాధికారి రవికుమార్, డిస్టిక్ క్యాబినెట్ కార్యదర్శి సనక సుబ్బారావు, జోన్ పెద్దలు ఉపద్రుష్ట రాంబాబు, పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐ.టి.ఐలో చేరుటకు 29వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ..

గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : గుడివాడలో గల కే.బీ.ఆర్ గవర్నమెంట్ ఐ.టి.ఐ కళాశాలలో చేరుటకు ఈనెల 29వ తేది ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అప్లికేషన్ పెట్టుకున్న వాళ్ళందరూ కౌన్సిలింగ్ కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో గుడివాడలో గల గవర్నమెంట్ ఐ.టి.ఐ లో హాజరు కావలసిందిగా కృష్ణాజిల్లా కన్వీనర్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి ఓ. మంజులాదేవి కోరడమైనది. వివరములకు 08674295953, 9346118232, 8143653907, 8297574757 ఫోన్ నెంబర్లు ని సంప్రదించాలనీ కోరారు.

## చైల్డ్ మ్యారేజ్, ప్రెగ్నెన్సీ ల జాగ్రత్తల పై అవగాహన సదస్సు



నందిగామ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : నందిగామ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ మరియు నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల ఆవరణలో చైల్డ్ మ్యారేజ్ మరియు ప్రెగ్నెన్సీ ల జాగ్రత్తలపై లీగల్ లిటరసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటు చేసినారు మండల లీగల్ సర్వీస్ కమిటీ ప్యానల్ అడ్వకేట్ మరియు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ షేక్ ఆజాద్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ మరియు ప్రెగ్నెన్సీలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను చట్టపరమైన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొమ్మినేని మౌలేశ్వరావు . రామారావు,బాలాజీ, మహిళా న్యాయవాది కే దివ్య ,కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప మరియు అధ్యాపకులు జిల్లా లీగల్ సెల్ కం ప్రొహిబిషన్ ఆఫీసర్ కె కిరణ్, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు ఫోక్సో యాక్ట్ గురించి బాల్యవివాహాలు నిరోధక చట్టం గురించి ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి వివరించి అవగాహన కల్పించారు.

## 30న ఏఎన్నార్ కళాశాలలో మెగా జాబ్ మేళా

గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఈనెల 30వ తేది అనగా శనివారం ఉదయం 9.00 గంటలకు రాష్ట్ర నైపున్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభమవుతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో ఎక్ట్రానిక్స్ సిస్టమ్స్, హెటిరో లాబ్స్, జోయాలుక్కాస్ జ్యువేలరీ, మేకనార్ ఫార్మా ప్రైవేటు లిమిటెడ్, బిగ్-సి మొబైల్స్, జె.సి.గ్రాఫిక్స్, మెడ్ ప్లస్, కురాకు ఫైనాన్సియల్ సర్వీస్, క్యూస్ కార్పొరేషన్ లిమిటెడ్, రాపిడో వంటి 10 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ జాబు మేళాకు విచ్చేయు విద్యార్థినీ, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత ఫార్మల్ డ్రెస్, బయోడేటా, ఆధార్ కార్డు, పాన్ కార్డు అర్హత కలిగిన అన్నీ సర్టిఫికెట్స్ ఫొటోస్టాట్ కాపీలను, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొని రాగలరు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగించు కోవాలని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు పేర్కొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఉద్యోగ కల్పనలో ఎప్పుడూ ముందు ఉంటుందని కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్ పేర్కొన్నారు. వివరముల కొరకు మొబైల్ ఫోన్ నంబర్స్ 9988853335, 8712655686, 8790118349, 8790117279 లను సంప్రదించాలనీ కోరారు.

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ



గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : అంతర్జాతీయ అధ్యక్షులు డా॥ తిరివీధి వేణుగోపాల్ ఆదేశాలు మేరకు వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య కళ్యాణమందరం నిర్వాహకులు పోకూరి మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా నీటి కాలుష్యం నివారణకై పంపిణీ చేసిన మట్టి విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శేగు వెంకట ప్రసాద్ వారి శ్రీమతి బబిత, క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, నేత్రదాన ప్రోత్సాహకులు మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు, వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ అధ్యక్షులు పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్త (బాబ్జి) తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు : ఎమ్మెల్యే రాము

**-మండల పరిషత్, పంచాయతీరాజ్ అధికారులతో రివ్యూ సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..**



గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల మండల పరిషత్ మరియు పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం గ్రామాల వారీగా స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాలు రూపొందించి తదుపరి సమావేశంలో తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగ సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, జిల్లా పరిషత్ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు లక్ష్యాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా గ్రామాల వారీగా అభివృద్ధి పనుల అంచనాల రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే రాము చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్ వస్తుందని, ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. రీ వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించేలా అధికారులకు స్పష్టమైన సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే ప్రజలు ప్రజా వేదిక కార్యాలయం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. గుడ్లవల్లేరు ఎంపీడీవో ఇంచార్జ్ మహమ్మద్ ఇమ్రాన్, నందివాడ ఎంపీడీవో మల్లీశ్వరి, గుడివాడ ఎంపీడీవో విష్ణు ప్రసాద్, పంచాయతీ రాజ్ డిఇ రవి, పంచాయతీరాజ్ ఏఈలు సూరిబాబు, గుడ్లవల్లేరు నాగేశ్వరరావు తదితర అధికారులు రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని సమక్షంలో "నేనే మీ ధైర్యం ట్రైలర్ ప్రారంభం

**-అతిథులుగా పాల్గొనీ ప్రారంభించిన గుడివాడ ప్రముఖులు పిన్నమనేని, యలవర్తి, బూరగడ్డ**



గుడివాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : క్షుద్ర శక్తులను నమ్ముకుంటే జీవితాలు నాశనమవుతాయని, సాయిబాబా ను నమ్ముకున్నవారికి అంతా మంచే జరుగుతుందనే నేపథ్యంలో నిర్మించిన "నేనే మీ ధైర్యం" చిత్రం విజయవంతం కావాలని అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఎన్. టి. ఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరరావు, జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంతులు కోరారు. బుధవారం రాత్రి శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో నేనే మీ ధైర్యం సినిమా ట్రైలర్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆర్. కె. క్రియేషన్స్ పతాకం పై నిర్మించిన నేనే మీ ధైర్యం చిత్రం కథ, చిత్రానువాదం, మాటలు, డి. ఓ. పి., నిర్మాత, దర్శకుడు రాము కత్తుల కష్టపడి గుడివాడ పరిసర ప్రాంతాలలో పెదపారుపూడి సాయిబాబా ఆలయంలో భూషణగుళ్ల, ఈడులమాద్దాలి గ్రామాలలో ఈ ప్రాంత కళాకారులతో చిత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. చిత్రం మంచి లాభాలు రావాలని మరిన్ని చిత్రాలు రాము లాంటి యువకుడు నిర్మించాలని అన్నారు. సాయిబాబా గా అజయ్ నారగాని, నానాజీగా మోర్ల కామేష్ గౌడ్, క్షుద్రమాంత్రికుడుగా రమేష్, బాబా భక్తులుగా చక్రవర్తి మల్లిపూడి, బాలాజీ లు,దయ్యాలుగా లక్ష్మి, ధన్వంత్రి దేవి, బాజీ, గోగం రామారావు, సాయిబాబా ఆలయ పూజారిగా వెంకటేశ్వరరావు లు నటించిన నేనే మీ ధైర్యం వినాయక చవితి రోజున విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ట్రైలర్ ను మాతో ప్రారంభింపచేయడం సంతోషంగా ఉందన్నారు. నేనే మీ ధైర్యం లో నటించిన నటీ నటులు అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వరస్వామి ఆలయ చైర్మన్ శాయన రాజేష్, ప్రముఖుడు శాయన గాంధీ, వంశీ, సమ్మెట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోత అరికట్టేందుకు శాశ్వత పరిష్కార చర్యలు

**● ఎడ్లంక దీవి కోత పరిశీలించిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారులు**





అవనిగడ్డ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : ఎడ్లంక దీవి కోత అరికట్టేందుకు శాశ్వత పరిష్కార మార్గాల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ సీఈ ఏ.విజయ్ భాస్కర్ తెలిపారు. గురువారం సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారులు అవనిగడ్డ మండలం లోని దీవి గ్రామం ఎడ్లంక దీవి చుట్టూ నెలకొన్న నది కోత సమస్యను పడవలో దీవి చుట్టూ తిరిగి పరిశీలించారు. దీవిలోకి వెళ్లి కోత కారణంగా ఇటీవల పలు ఇళ్ళు, చెట్లు, గుడి నదిలో పడిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. దీవి వాసులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు, నది కోతకు గురవుతున్న క్రమం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు తమకు అవనిగడ్డలో ప్లాట్లు ఇవ్వాలని కోరగా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ తెలిపారు. ఇటీవల గ్రామసభలో అర్జీలు సమర్పించిన వారు కాకుండా ఇంకా ఎవరైనా ప్లాట్లు కావాలంటే తమకు అర్జీలు సమర్పించాలని తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు సూచించారు. అనంతరం ఇటీవల రెవిన్యూ అధికారులు డ్రోన్ ద్వారా తీయించిన వీడియోలను ఎంపీపీ స్కూల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ మాట్లాడుతూ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో సీఎం చంద్రబాబు ఆదేశాలతో దీవిని పరిశీలించినట్లు తెలిపారు. సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన ప్రణాళికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలిపారు. నది సముద్రంలో కలిసే ప్రాంతంలో నది ప్రవాహం తరచూ తన దిశను మార్చుకుంటూ ఉంటుందన్నారు. ఈ క్రమంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో కూడా తరచూ మార్పులు సంభవిస్తూ, నూతన ఇసుక, మట్టి దిబ్బలు ఏర్పడుతూ ఉంటాయన్నారు. వీటి ప్రభావంతో పాత దీవులు కోతకు గురి అవుతూ ఉంటాయన్నారు. బ్రహ్మపుత్ర నది వద్ద ఇలాంటి పరిస్థితి ఎదుర్కొనేందుకు జియో ట్యూబ్, జియో బ్యాగ్, జియో గ్రాయిన్స్ తరహా ఏర్పాట్లు చేస్తూ ఉంటామన్నారు. ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లు చేసే అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ ఎస్ఈ జీ.శివకుమార్ రెడ్డి, కృష్ణా డెల్టా సిస్టం సీఈ బీ.రాంబాబు, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావు, కేసీ ఈఈ రావెళ్ల రవికిరణ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఆర్.సీ డీఈఈ సీహెచ్.గోపీనాథ్, తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, ఏఈఈ కట్టా హరీష్, సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి. అరుణ సేవలు ప్రశంసనీయం

**-ఘనంగా సత్కరించిన డాక్టర్ నల్లాని రాజేశ్వరి**



అనంతపురము,ఆగష్టు 28 (వార్తాప్రభ) : స్నేహలత ఆసుపత్రుల అధినేత, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి. అరుణ సేవలు ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో మూడు దశాబ్దాలకు పైగా విశేష సేవలందిస్తున్న డా. అరుణను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లాని మాట్లాడుతూ, స్నేహలత ఆసుపత్రిలో పుట్టిన తన కుమార్తె డాక్టర్ గొర్తి నిఖిత, ఇదే ఆసుపత్రిలో కొంతకాలం వైద్యురాలిగా పనిచేయడం గర్వకారణమన్నారు. వైద్య నిపుణురాలిగా సామాజిక బాధ్యతతో సేవలందిస్తూ డాక్టర్ అరుణ ఎందరికో స్ఫూర్తిదాతగా నిలిచారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రోగులను రక్షించడంలో మానవతా దృక్పథంతో సేవలు అందించడంలో వారి కృషి ప్రశంసించదగిందన్నారు. అనేక సందర్భాలలో, ముఖ్యంగా అవసరమైన వారికి ఇక్కడ వైద్యులు అందించే సేవలు ఎంతో గొప్పవన్నారు. ప్రసూతి వైద్య నిపుణులు, శస్త్రచికిత్స నిపుణులు వంటివారు, అనేకమంది ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించేలా డాక్టర్ అరుణ నిరంతరకృషి సాగిస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో కూడా విశిష్ట పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య విద్యను అందించడం ద్వారా, ఆరోగ్య శిబిరాల ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారనీ డాక్టర్ నల్లాని రాజేశ్వరి పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**● వరదల వలన మంచి నీటి సరఫరా కి అంతరాయం**

**● మున్సిపల్ కమిషనర్ లోవరాజు**



నందిగామ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : పట్టణములో కురుస్తున్న భారీ వర్షముల వలన మరియు మున్నేరు స్కీం వద్ద వరదల కారణంగా వలన మంచినీరు సరఫరా చేయు మోటార్లు ఆన్ చేయాడానికి అవకా శం లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని, ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు కోరారు. గురువారం కమిషనర్ లోవరాజు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వలన పట్టణంలో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ప్రవాహం తగ్గిన వెంటనే మోటార్లను రిపేర్ చేసి నీరు విడుదల అత్యవసరంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం కీసర,గుడిమెట్ల నుంచి వచ్చే నీటినే పురపాలక సంఘ పరిధిలో సర్దుబాటు వల్ల నీటి విడుదల ఆలస్యంగా జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. త్రాగు నీటికి అంతరాయం ఏర్పడటం వలన ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల ప్రధాన డ్రెయిన్ల నందు పూడిక తీసిన కాలవలను పరిశీలించారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాలు పడుతుండటంతో నీటిని కాచి చల్లార్చుకొని త్రాగలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పణి శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దాములూరు వరద నీటిని పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్

**● గణపతి నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన పోలీసు**



నందిగామ,ఆగష్టు 28 (వార్తాప్రభ) : పట్టణంలో గణపతి నిమజ్జన ఏర్పాట్లను సీఐ వై వి ఎల్ నాయుడు, మున్సిపల్ ఏ ఈ ఫణి శ్రీనివాస గురువారం పరిశీలించారు. నిమజ్జన ప్రదేశంలో బారికేడ్లు, లైటింగ్, డ్రైనేజ్, రవాణా సౌకర్యాలను సమీక్షించారు. ప్రజలు శాంతి భద్రతల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలని, అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దాములూరు వరద నీటి ప్రభావాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి వి ఎల్ నాయుడు సూచించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ ఓ సీ ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే



పెనుగంచిప్రోలు,ఆగష్టు 28 (వార్తాప్రభ) : జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన షేక్ జాన్ బాషా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి తగిన స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి సిఫార్సు లేఖ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అభ్యర్థించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రూ. 1,75,000/- (ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయల) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ ఓ సీ మంజూరు చేసింది. ఈ ఎల్ ఓ సీ ని ఎమ్మెల్యే వారి నివాసంలోనే బాధిత కుటుంబ సభ్యులకి అందజేసి, త్వరితగతిన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి దశరథ జనార్ధన్, షేక్ కలాం సాహెబ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

- అభివృద్ధికి విఘ్నాలు తొలగిపోవాలి
- గణనాధుని సంపూర్ణ అనుగ్రహం ప్రజలపై ఉండాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ




**విజయవాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** గణనాథుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా సుఖసంతోషాలు, ప్రశాంతత, పాడిపంటలతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని ఎలాంటి విఘ్నాలు లేకుండా రాష్ట్రాభివృద్ధికి విఘ్న నాయకుడి ఆశీస్సులు ఎల్లవేళలా లభించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ అన్నారు. తాడేపల్లి లోని ఆర్. ఎల్. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గణేష్ ఉత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడికి ఎంతో ఇష్టమైన ఉండ్రాళ్లను భక్తితో సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, ఉపాధి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిరాఘాటంగా కొనసాగేందుకు విఘ్నాధిపతి అనుగ్రహం మెండుగా ఉండేలా రాష్ట్రవ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా సంపూర్ణ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ప్రత్యేకించి ఎన్టీఆర్ జిల్లాలో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవ నిర్వహణ వేదికలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఒకే రోజు 7730 మట్టి విగ్రహాల ను తయారు చేసి వరల్డ్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.స్వాతంత్రానికి పూర్వం లోకమాన్య బాలగంగాధర తిలక్ 1893లో ప్రారంభించిన ఈ సాంప్రదాయం మునుముందు కొనసాగేందుకు నవరాత్రి ఉత్సవాల నిర్వహణ ఆయా ప్రాంతాలలో ఉన్న నివాసితులు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్. ఎల్. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ కమిటీ గౌరవ సలహాదారు గొట్టుముక్కల రామారావు, అధ్యక్ష, కార్యదర్శులు మల్నీడి మధుబాబు, ఎ.వి. సూర్యనారాయణ, సభ్యులు సుధాకరరావు, సుంకర శ్రీనివాసరావు, జి.మణికుమార్, సి హెచ్. సతీష్, ఉయ్యూరు కోటేశ్వరరావు, కంటే రామ్మోహన్, వి.వి. ప్రసాద్, పి ఉపేంద్ర, ఎవికె ప్రసాద్, సతీష్ కుమార్, కల్నల్ రాంబాబు, ఎన్.ఎస్. రావు యార్లగడ్డ రవీంద్ర బాబు తదితరులు అపార్ట్మెంట్ వాసులు భక్తులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు శుభం కలగాలి : పాతర్ల రమేష్..

- పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు.
- పర్యావరణహిత వినాయకుని పూజించి ప్రజలకు ఇబ్బందిలేకుండా పండుగ జరుపుకుందాం. :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...



**విజయవాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** "గణనాథుడు, పార్వతీపుత్రుడు, విఘ్నాలను హరించే విఘ్నేశ్వరుని అనుగ్రహం...చల్లని చూపులతో ప్రజలకు శుభం కలగాలి. వినాయక చవితి పర్వదినం మనందరికీ సుదినం. ఏడాదిలో అతి ప్రధాన పండుగైన వినాయక చవితిని ప్రజలందరూ పర్యావరణ హితంగా జరుపుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆశిస్తున్నాను. పాలవెల్లితో అలంకరించిన పార్వతీసుతుని పూజావిధానంలో ఎన్నో ఆరోగ్య రహస్యాలున్నాయి. ఔషధ గుణాలున్న పత్రాలతో సంకట హర మూర్తిని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్య సిద్ధి.. ఆయురారోగ్యాలు కలుగుతాయి. గణేషుని మండపాలకు ఉచిత విద్యుత్ అందచేయాలన్న కూటమిప్రభుత్వ నిర్ణయంతో వినాయకుని మందిరాలతో పాటు, ఊరూరా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ పందిళ్లు, చుట్టుపక్కల పరిసరాలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతాయి. శ్రుతిమించిన ధ్వని కాలుష్యం, బాణసంచా కాల్పులతో ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో లంబోదరుని పూజించి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆ గణేశుని టిడిపి నేత పోతర్ల రమేష్ ప్రార్థించారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- హెచ్.ముత్యాలంపాడు బుడమేరు వాగు బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్
- వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు




**జి.కొండూరు,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న వేళ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జి.కొండూరు మండలంలోని హెచ్.ముత్యాలంపాడు బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరు వాగు వరద పరిస్థితిని రెవెన్యూ,జలవనరుల శాఖ అధికారులు లతో కలిసి గురువారం పరిశీలించారు.ప్రస్తుతం ఎన్ని క్యూసెక్కుల నీరు వచ్చింది ఆరా తీశారు. పొలాలకు వెళ్లే సాగునీటి కాలువలో తూటు కాడ అడ్డుపడి పొలాలకు నీరు అందడం లేదని కాలువల్లో తూటుకాడ తొలగించాలని స్థానిక రైతులు కలెక్టర్ కి మొరపెట్టుకున్నారు.వెంటనే కలెక్టర్ స్పందించి తూటుకాడ తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ లను ఆదేశించారు.అలాగే వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద వరద ప్రవాహాన్ని కూడా అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రస్తుతం రెగ్యులేటర్ వద్ద 4000 క్యూసెక్కుల వరద ప్రవహిస్తుందని ఇరిగేషన్ ఇరిగేషన్ ఈ ఈ గంగయ్య కలెక్టర్ కు వివరించారు.అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడుతూ వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద వరద ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేసి తెలియజేయాలన్నారు.వాగులు, వంకల వద్ద వరద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ డిఈ ఎన్ సత్యనారాయణ,బుడమేరు ఏఈ వెంకటేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేంద్ర సింగ్, వీఆర్వోలు లాలు కృపానందం, ఐయుదు, కట్టుబడిపాలెం,కవులూరు గ్రామపంచాయతీ కార్యదర్శులు బి.రామచంద్ర రావు, సరోజ రాజ్ ఉన్నారు.

# వీరమాచినేని బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** వీరమాచినేని బుజ్జీ కమిటీ ఆధ్వర్యం లో వేలేరు రోడ్ లోని సి ఐ ఆఫీసు దగ్గర వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయటం జరిగింది. పూజారి సురేష్ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రులు పూజ కార్యక్రమాల లో భాగంగా ఏడవ రోజు అనగా మంగళవారం అన్నదాన కార్యక్రమం జరుగును కావున భక్తులు అందరూ ఫల్గుణి జయప్రదం చేయాలని వీరమాచినేని బుజ్జి కోరారు. ఈ పూజా కార్యక్రమంలో వీరమాచినేని శివరావు, సౌజన్య, వెలగపూడి సురేష్, గూడవల్లి మధుసూదన్ రావు, ఊహ, పోతినేని శివరామకృష్ణ, పాలడుగు రామకృష్ణ, గూడవల్లి వంశీ, నవ్య, ముప్పాళ్ళ కిరణ్, విశ్వకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గండి వాగు వరద తో లింగగూడెం కు రాకపోకలు బంద్



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 28 (వార్తాప్రభ) :** రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు వల్ల పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామం వద్ద గండి వాగు వరదల తో పొంగి పోర్లడం వల్ల పెనుగంచిప్రోలు కు లింగగూడెం రాకపోకలు నిలిసిపోయాయి.

# సర్వే నం,329/1, 342, 342/1లో ఆగని భూ..కబ్జాలు




సర్వే నంబర్ 329/1 కైసర్ నగర్





**కుత్బుల్లాపూర్,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** గాజులరామారం పరిధిలోని సర్వే నం,329/1 లో ప్రభుత్వ భూములు పెద్ద మొత్తంలో సర్వే నంబర్లు మార్చి న్యాయస్థానాన్ని తప్పు తోవా పట్టించి కోర్టు ఆర్డర్ తీసుకొని ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు ఈ కబ్జాదారులు. మరి అన్నీ తెలిసి కూడా కబ్జాలకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూము ల్లో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయనే సమచారం రెవెన్యూ అధికారులకు ఉన్నా కాపాడే యత్నం చేయడం లేదు. కనీసం స్థలం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో కబ్జా రాయుళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. అడిగే నాథుడు లేకపోవడంతో దర్జాగా ప్రభుత్వ సూచిక బోర్డులు తొలగించి ప్రభుత్వ భూమిలో ఏకంగా బండారాలతో క్వారీ గుంతలు పూడుస్తూ ట్రాక్టర్తో చదును చేసి హద్దు రాళు పాతారు. వారం రోజులుగా కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అడ్డా వేసి మరీ కబ్జాకు యత్నిస్తున్నారు.

**అధికారులతో సెటిల్మెంట్లు..?..** ప్రభుత్వ స్థలంలో ఎలాంటి చర్యలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నా గాజులరామారం పరిధిలో అవేమీ అమలు కావడం లేదు. పాలకుల కనుసన్నల్లో నాలుగు రోజుల క్రితం కొందరు ప్రైవేటు వ్యక్తులు గాజులరామారం పదవిలోని కట్ట మైసమ్మ బస్తి సర్వేనెం,329/1 ప్రభుత్వ స్థలంలో కొలతలు తీయడం వివాదాస్పదంగా మారింది. ఇటీవల సర్వే నంబర్లను మార్చి ఓ ప్రైవేట్ సర్వే నంబర్ తో గోల్మాల్ చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఇందుకు సహకరించడం చర్చనీయాంశం అవుతోంది. ఏకంగా ప్రభుత్వ స్థలంలో ఓ రెవెన్యూ అధికారి , దగ్గరుండి కొలతలు తీయించడం వివాదాస్పదంగా మారింది. కుత్బుల్లాపూర్ మండల్ రెవెన్యూ గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్బీ329/1 లో 20 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. అందులో ఇప్పటికే కొందరు ఇళ్ల నిర్మాణం చేసుకోగా తాజాగా కాంగ్రెస్ అండదండలతో కొందరు మిగతా స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. రహదారి కి దగ్గర్లో ఆనుకొని ఉండడంతో ఆ ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు ప్రభుత్వ భూమి సర్వే నంబర్:329/1 లో కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు.

**సమీపంలోని మరో స్థలాలు కూడా...!..** ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అక్రమార్కులు అంతటితో ఆగకుండా గాజులరామారం పరిధిలో గల కట్ట మైసమ్మ బస్తి సర్వే నం, 329/1, దేవేందర్ నగర్ గాలి పోచమ్మ దేవస్థానం దగ్గర సర్వే నం, 342 కైసర్ నగర్ 342/1, కైసర్ నగర్ మెయిన్ రోడ్ ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న మరో భూమిపై కూడా కన్నేశారు. 329/1 లోని రెండెకరాల ప్రభుత్వ భూమి ఉండగా, దాన్ని కబ్జా చేసే క్రమంలో శుక్రవారం చదును చేసి హద్దురాళ్లు పాతారు. ఈ విషయమై కూడా కొందరు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. సంఘటన ఉదయం జరుగగా సాయంత్రం వరకు కూడా అధికారుల నుంచి స్పందన లేదు. పక్కనే ఉన్న భూమిని కబ్జా చేసినప్పుడే అధికారులు స్పందించి ఉంటే అక్రమార్కులు సమీపంలోని మరో స్థలం వైపు కన్నెత్తి చూసేవారు కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే నంబర్:329/1 లోని 20 ఎకరాలలో క్వారీ గుంతలు ఉండేదవి. దాన్ని సుమారు 25 ఏళ్ల కిత్రం ప్రభుత్వం స్వాధీనం చేసు కోగా ప్రజలు న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ విషయమై వారు హైకోర్టు తోపాటు, ముఖ్యమంత్రి కార్యాలయాన్ని కూడా ఆశ్రయించారు. ఈ విషయమై కలెక్టర్కు, తహసీల్దార్కు ప్రభుత్వపరంగా విచారణ కోసం ఆదేశాలు కూడా జారీ అయ్యాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు సంవత్సరం క్రితం అప్పటి తహసీల్దార్ సర్వే సైతం నిర్విహించారు. సదరు స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని స్థానికులను తహసీల్దార్ ఆదేశించారు. అయినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా అందులో చొరబడి క్వారీ గుంతలు పొడుస్తూ కబ్జాకు యత్నించడం గమనార్హం.

### హైడ్రా అధికారులు స్పందించాలి..

పట్టపగలు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది. సర్వే నంబర్: 329/1 లో జరుగుతున్నకు భూకబ్జాలపై చర్యలు తీసుకుపోవడంలో నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతోంది. ఇప్పటికైనా హైడ్రా అధికారులు వెంటనే స్పందించి గతంలో జరిగిన భూకబ్జాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ స్థలాల్లోని కాపాడవలసిన అని ప్రజలు కోరుతున్నారు.



సర్వే నంబర్ 342/1 కైసర్ నగర్






# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినాయక పూజలు...



**కృత్తివెన్ను,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** విశ్వహిందూ పరిషత్, బంటుమిల్లి ఖండ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎమరాల్డ్ ఆర్గానిక్ స్టోర్ జయరాం సహకారంతో బంటుమిల్లిలోని జయపురం, సాతులూరు, బంటుమిల్లి, గ్రామాలలో ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయకుని విగ్రహాలు తో మండపం ఏర్పాటు చేసి వినాయక పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బంటుమిల్లి ఖండ అధ్యక్షులు కంఠమనేని మురళి, పుప్పాల నరసింహారావు, ఇల్లూరి నాగబాబు, మురాల వెంకటేశ్వరరావు, జల్లూరి కిరణ్ గుప్త మరియు ఆయా గ్రామాల లో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు..

# వాగులను పరిశీలించిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని చంద్రు పట్ల రేగటి వాగు, పుట్రెల అలుగు వాగు తదితరాలను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పరిశీలించారు. వాగులు పొంగితే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల సిబ్బందితో ఆమె చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సూచనలను పాటించండి
- కచ్చిత సమాచారానికి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి కాల్ చేయొచ్చు
- 91549 70454 కంట్రోల్ రూమ్లో 24x7 సమన్వయ శాఖల సిబ్బంది
- కృష్ణానది, బుడమేరు, మున్నేరులో ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఆగష్టు 28 (వార్తాప్రభ) :** జిల్లాలో వర్షాలు, వరదలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) నుంచి జిల్లాలో వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయం యూనిట్గా 24X7 ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, వరద స్పందన బృందాలు క్రియాశీలంగా ఉన్నాయన్నారు. కృష్ణా వరద నీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 95 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామన్నారు. ఎగువున కురిసిన వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంకకు చెందిన కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బుడమేరు, మున్నేరులో ప్రవాహాలను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని.. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక బృందాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఈ వాగుల్లో ప్రవాహాలు సాధారణంగానే ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విజయవాడ నగరంలో వర్షాలు కురిసే సమయంలో డ్రెయిన్ల నుండి వర్షపు నీటిని బయటకు పంపడానికి.. నీటిపారుదల శాఖతో సమన్వయంతో ఏలూరు, రైవాస్ ప్రధాన కాలువల నీటి మట్టాన్ని తగ్గించడం జరుగుతోందని వివరించారు. కొండ ప్రాంతాల ప్రజలను నగరపాలక సంస్థ సిబ్బంది సహాయంతో అప్రమత్తం చేశామని.. వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడే ప్రమాదమున్నందున.. పునరావాస కేంద్రాలకు రావాలని, దాదాపు 32 పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా తీసుకుంటున్న చర్యల్లో ప్రజలు.. అధికారులు, సిబ్బందికి సహకరించాలని, హెచ్చరికలను తేలిగ్గా తీసుకోవద్దని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**91549 70454తో కమాండ్ కంట్రోల్ కేంద్రం:** వర్షాలు వరదల నేపథ్యంలో 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ఇందులో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత వర్షపాతం నమోదైంది? వాగుల్లో ప్రవాహ పరిస్థితి ఎలా ఉంది? ఇలా వివిధ అంశాలను నిరంతరం సేకరిస్తున్నట్లు తెలిపారు. రియల్ టైమ్ సమాచారం అందుబాటులో ఉన్నందున ప్రజలు సమాచారం కోసమైనా, సహాయానికైనా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయొచ్చని సూచించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాలని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188